“రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ‘ఖజా’ (అల్ ఖజా - الْقَزَعِ) చేయుటను నిషేధించినారు.”

ఇబ్నె ఉమర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం: “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ‘ఖజా’ (అల్ ఖజా - الْقَزَعِ) చేయుటను నిషేధించినారు.”
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

తలలో కొద్ది భాగాన్ని క్షవరం చేసి కొద్ది భాగాన్ని అలాగే వదిలి వేయడాన్ని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిషేధించినారు. (తలలో కొద్ది భాగాన్ని క్షవరం చేసి, కొద్ది భాగాన్ని అలాగే వదిలి వేయడాన్ని ‘ఖజా’ అంటారు) ఈ నిషేధము పురుషులందరికీ సమానంగా వర్తిస్తుంది, పిల్లలు, యువకులు, మధ్య వయస్కులు, వృద్ధులు అందరికీ. అయితే స్త్రీలు తమ తలను క్షవరం చేసుకోవడానికి, లేదా చేయించుకోవడానికి అనుమతి లేదు. అది వారి కొరకు పూర్తిగా నిషేధము.

http://www.sunnah.global/hadeeth/te/show/8914